మంత్రి, కలెక్టర్ రాకపోవడంతో నిరాశ చెందిన గ్రామస్తులు

విశాలాంధ్ర-జీకే వీధి : అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధి మండలంగుమ్మల్లగొంది గ్రామములో గ్రామ ప్రజలు మంగళవారం తమ గ్రామానికి కలెక్టర్, రాష్ట్ర గిరిజన శాఖమంత్రి గుమ్మడి సంధ్యారాణి తమ గ్రామంలో పంట నష్టాలపై సందర్శించే అవకాశం వుండగా గ్రామస్తులందరూ ఉదయం 10 గంటల నుండి సాయింత్రం 4 గంటల వరకు తమ సమస్యలు విన్నవించేందుకు ఎదురుచూసారు. జిల్లా ఎస్పీ అనుమతి ఇవ్వకపోవడంతో గుమ్ముల్లగోంది వెళ్లలేకపోయారు. కలెక్టర్, గిరిజన మంత్రితో ప్రభుత్వ అధికారులు సందర్శించకపోవడం వల్ల గుమ్మల్లగొంది గ్రామస్తులు నిరాశ చెందారు.

వరద బాధితుల జల దీక్ష

విశాలాంధ్ర-చింతూరు : చింతూరులో మంగళవారం ఓడ్డు ప్రజలు జల దీక్ష చేశారు. ప్రతి ఏడాది వరదలవల్ల నష్టపోతున్నామని సామాన్లు సర్దుకోటానికి కూడా అవకాశం లేకుండా పోయిందని ప్రతిసారి వరదలు రావడం వల్ల తాము ఆర్థికంగా నష్టపోతున్నామని తమకు పోలవరం అర్ అర్ ప్యాకేజీ ఇచ్చి, పునరావాసం వెంటనే కల్పించాలని జలదీక్ష చేపట్టారు. ఉన్నతాధికారులు వచ్చి తమకు సమాధానం చెప్పాలని కోరారు. ప్రతి ఏడాది కట్టుబట్టలతో బయటికి రావాల్సి వస్తుందని, సంపాదించు కున్నదంతా వరదల్లో కలిసిపోతుందని, సర్వే అయిపోయింది కావున తమకు వెంటనే ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఒక నాయకుడు కూడా తమ వద్దకు వచ్చి ఎలా ఉన్నారని అడిగినవారు కరువయ్యారని, ఇంట్లో సామాను పునరావాస కేంద్రానికి చేర్చడానికి ఒక్క వాహనం కూడా సమకూర్చలేదని వాపోయారు.

స్టాఫ్‌నర్స్‌లను క్రమబద్ధీకరించాలంటూ వినతి

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : ఒప్పంద ప్రతిపాదికాన పీహెచ్సీల్లో పని చేస్తున్న స్టాఫ్ నర్సులను క్రమబద్ధీకించాలని కోరుతూ స్టాఫ్ నర్సులు దుంబ్రిగుడ పిహెచ్‌సి వైద్యాధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఆసంఘం నాయకులు దీన, కొండమ్మ మాట్లాడుతూ 24 గంటల ఆసుపత్రుల్లో గిరిజనులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వాలు మారుతున్న క్రమబద్ధీ కరణలో జాప్యంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి స్టాఫ్ నర్సులను క్రమబద్ధీ కరించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.

కోతకు గురైన పెదపాడు మెటల్ రోడ్డు

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : మండలంలో అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలతో పోతంగి పంచాయతీ పెదపాడు గ్రామానికి మెటల్ రోడ్డు కోతకై గురైంది.చాపరాయి గెడ్డ నుంచి పెదపాడు వరకు గతేడాది మెటల్ రోడ్డును లక్షలాది రూపాయల నిధులతో పనులు చేపట్టారు. నిర్మించి ఏడాది కాకమునుపే మెటల్ రోడ్డు వర్షాలతో కొట్టుకుపోవడంతో గిరిజనులకు రవాణా కష్టాలు వెంటడాల్సిన పరిస్థితి ఏర్పడింది. నాణ్యత ప్రమాణాలను పాటించకుండా నిర్మాణం జరగడంతోనే రోడ్డు కొట్టుకుపోయిందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం, రోడ్డు పూర్తికాకుండనే బిల్లులను గుత్తేదారుడికి చెల్లింపులు చేసారని గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన కోతకు గురైన రోడ్డును పూర్తి చేసి రవాణా సౌకర్యం కల్పించాలని, లేనిపక్షంలో మండల పరిషత్తు కార్యాలయంలో ఆందోళన చేపడతామని గిరిజనులు తెలిపారు.

రోగులను బోటు ద్వారా ఆస్పత్రికి చేర్చిన సిబ్బంది

విశాలాంధ్ర-చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి గత కొన్ని రోజులుగా జలదిగ్బంధంలో ఉన్న గ్రామాల నుండి అత్యవసరంగా అధికారులు బోటును ఏర్పాటు చేశారు. ఆ బోటులో పెద్ద సీతనపల్లి గ్రామానికి చెందిన మడివి లక్ష్మి అనే మహిళ అనారోగ్యంతో తీవ్రంగా బాధపడుతుంది. అలాగే బొద్రాయిగూడెం గ్రామానికి చెందిన పులి రాముడు అనే వ్యక్తికి ఫిట్స్, కీళ్ల నొప్పులు, బొద్రాయి గూడెం గ్రామానికి చెందిన ముచ్చిక లక్ష్మయ్య వ్యక్తికి కీళ్ల వాపులతో అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారిని ముకునూరు నుండి బోటుపై చింతూరు తీసుకొని వచ్చారు. బోటు నుండి 108 సిబ్బంది వినోద్ తో కలిసి చింతూరుకు చెందిన విలేఖరి యర్రం కాశి, బోటు నిర్వాహకులు యర్రం నాగరాజు పేషెంట్లను స్ట్రక్చర్‌పై మోసుకుంటూ 108 వాహనంలోకి ఎక్కించి చింతూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

వర్షాలకు కూలిపోయిన గంగవరం బ్రిడ్జి

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం దారకొండ, గుమ్మిరేవులు, దుప్పులవాడ పంచాయతీల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గడ్డలు పొంగి ప్రవహించడంతో రహదారులు లేని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా దారకొండ పంచాయితీ గంగవరం బ్రిడ్జి కూలిపోయింది. దుప్పులవాడ పంచాయతీ అగ్రహారం బ్రిడ్జి కోతకు గురి అయింది. అలాగే పంట పొలాల్లో పెద్ద పెద్ద రాళ్లు వచ్చి చేరాయి. చాలా ఎకరాల్లో ఇసుక మ్యాటలు వేశాయి. వందలాది ఎకరాల్లో పంట నష్టపోయారు సోడి సేలు సామ పంట మొత్తం నష్టపోయారు. త్వరగా అధికారులు వచ్చి వీటి నష్టాన్ని అంచనా వేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుంకరి విష్ణుమూర్తి అధికారులను కోరుతున్నారు.

మన్యంలో విజృంభిస్తున్న విష జ్వరాలు

- ముందస్తు ప్రణాళిక లేని వైద్యాధికారులు
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో పెరుగుతున్న రోగుల తాకిడి

విశాలాంధ్ర-పాడేరు : మన్యం ప్రాంతంలో సంవత్సరానికి దాదాపుగా8 నెలల పాటు వర్షపాతం అధికంగా ఉండటం వలన మన్యం ప్రాంతంలో తేమావతవరణం ఎక్కువగా ఉండడం సూక్ష్మజీవులు అధికంగా వృద్ధి చెందుతున్నాయి. దీనివలన ఏజెన్సీ ప్రాంతంలో అపరిశుభ్రత, తాగునీటిలో సూక్ష్మజీవులు వృద్ధి వలన గిరిజన ప్రాంతంలోని ప్రతి గ్రామంలోనూ వైరల్ ఫీవర్లు (విష జ్వరాలు) విజృంభిస్తున్నాయి ముఖ్యంగా ప్రమాదకరమైనటువంటి మలేరియా, టైపాడ్, డెంగ్యూ, వైరల్ ఫీవర్లుతో గిరిజన ప్రాంత ప్రజలు ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో ఇబ్బంది పడుతున్నారు.దీనిపై అటు అధికారులు ఇటు రాజకీయ నాయకులు ఎప్పుడు కూడా ముందస్తు చర్యల్లో భాగంగా అపరిశుభ్రతపైగని, తాగునీటి సమస్యలపై స్పందించినటువంటి దాఖలు లేవు.ఈ సంవత్సరంలో కూడా ముసురు అధికమై తుపానుల ప్రభావంతో మన్య ప్రాంత ప్రజలు గ్రామాలకు గ్రామాలు విష జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు. మొన్నటికి మొన్న హుకుంపేట మండలం బిమవరం పంచాయతీలోరెండు గ్రామాల ప్రజల మొత్తం విష జ్వరాలకు గురయ్యారు. ఇది కాకుండా మన్య ప్రాంతంలో అనేక గ్రామాలు విష జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు.ప్రస్తుతం గిరిజన ప్రాంతంలో ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో రోజుకి సుమారుగా వైరల్ ఫీవర్ లతో వందల సంఖ్యల్లో ఆస్పత్రులు పాలవుతున్నారు. దీనికి ప్రధాన కారణం వైద్య శాఖ నిర్లక్ష్యం, ముందస్తు చర్యలు తీసుకోకపోవడం, సరిపడ్డ మందులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో లేకపోవడం, మలేరియా సిబ్బంది దీనిపై ముందస్తు చర్యలు తీసుకోని ఇంటింటికి దోమల మందు పిచికరి చెయ్యకపోవడం, సకాలంలో దోమతెరలు పంపిణీ చేయకపోవడం, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రతి గ్రామానికి పరిశుభ్రమైన మంచినీటి సరఫరాపై శ్రద్ధ చూపకపోవడంవంటివి అనేక ప్రభుత్వ నిర్లక్ష్యాలు కళ్ళ ముందు కనబడుతున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, రాజకీయ నాయకులు,కూటమి ప్రభుత్వ నాయకులు స్పందించి తక్షణ చర్యలు తీసుకొని ప్రతి మారుమూల గ్రామానికి మెడికల్ మెడికల్ క్యాంపులు నిర్వహించి, ప్రతి గిరిజనుడికి వైద్య సేవలు అందించాలని ప్రజా సంఘ నాయకులు అమర్, రాజబాబులు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అధికారులు వారి నిర్లక్ష్యాన్ని వదిలిపెట్టి ముందస్తు చర్యలు చేపట్టి విష జ్వరాల నుంచి గిరిజనులను కాపాడాలని ప్రజా సంఘ నాయకులు కోరుతున్నారు.

యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక రహదారులు పునరుద్ధరణ

- ఏడు అసంబ్లీ సెగ్మెంట్లో ఫరిధిలో శాస్వత రహదారులులి
- గిరిజన ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు : మంత్రి సంధ్యా రాణి

విశాలాంధ్ర-జీకే వీధి/చింతపల్లి: గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతుందని, జిల్లాలో వర్షాలకు దెబ్బతిన్న రహదారులను యుద్ధప్రాతిపదికన తాత్కాలికంగా పునరుద్ధరణ చర్యలు చేపడతామని, రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీశిసు శాఖామాత్యులు గుమ్మడి సంధ్యా రాణి హామీ ఇచ్చారు. గత కొంత కాలంగా కురుస్తున్న భారీ వర్షాలకు చింతపల్లి మండలం చట్రపల్లి గ్రామంలో కొండ చరియలు విరిగిపడి కుమారి అనే మహిళా మృతి చెందడం మరో ముగ్గురు గాయపడి ఆసుపత్రి పాలవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆ గ్రామం వెళ్లి భాదితులను పరామర్శించడానికి బయలుదేరి ముందుగా లంబసింగి ఆతిది గృహం చేరుకున్న మంత్రి జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, ఎస్పి అమిత్ బర్దర్, ఐటిడిఎ పిఒ వి.అభిషేక్ మర్యాదపూర్వకంగా కలిసి వర్ష పరిస్థితులు, నష్టాలు వివరించారు. అనంతరం మడిగుంట వద్ద కొట్టుకుపోయిన డైవర్షన్ పరిశీలించారు. చింతపల్లి, జీకేవిది మండలాల్లో పర్యటించిన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అధిక వర్షాలతో రహదారులు కొట్టుకపోవడం, చట్రపల్లి గ్రామంలో కొండ చర్యలు విరిగిపడి మహిళ మృతిచెందడం మరి కొంతమంది గాయపడటంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించి ఆదేశించడంతో పర్యటిస్తున్నానని చెప్పారు. మడిగుంట గ్రామంలో గిరిజనులు గ్రానైట్ క్వారీ వల్ల తమకు మంచినీరు లభించడం లేదని, గిరిజనులు అనారోగ్యం పాలవుతున్నారని మంత్రి దృష్టికి తీసుకొని రావడంతో తక్షణమే విచారణ చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా క్వారీ నిర్వహిస్తే తవ్వకాలను నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ని ఆదేశించారు. ఆరు వేల ఎకరాలలో పంటలు నష్టపోయాయని, నష్టపోయిన ప్రతి గిరిజన రైతుకి పరిహారం చెల్లిస్తామని మంత్రి వెల్లడించారు. అదేవిధంగా పశువులు నష్ట పోయిన వారికి కూడా నష్టపరిహారం అందిస్తామన్నారు. చిన్న గడ్డ గ్రామంలో వర్షాలకు కొట్టుకుపోయిన పంట పొలాలను ఆమె సందర్శించారు. అనంతరం సీలేరు వెళ్లే ప్రధాన రహదారి సంపంగి గొంది వరకు ఆమె పర్యటించారు. అనంతరం సంపంగి గొంది వద్ద కొండ చరియలు పడి మూసుకుపోయిన రహదారిని పరిశీలించి పాత్రికేయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అరకు పార్లమెంట్ ఫరిదిలోని ఏడు అసంబ్లి సెగ్మెంట్లలో శాశ్వత రహదారులు దశలవారీగా నిర్మిస్తామని చట్రపల్లి లో కొండ చర్యలు విరిగిపడటంతో ఓ గిరిజన మహిళ కుమారి మృతి చెందడం, మరో ముగ్గురు గిరిజనులు గాయపడిన విషయమై విచారం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ సంఘటనపై స్వయంగా పరిశీలించి ఆదివాసీలకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనను పంపించారని, ఐనప్పటికీ పరిస్థితులు అనుకూలించ లేదని ఆవేదన వ్యక్త పరిచారు. చట్రపల్లి గ్రామంలో గిరిజనులకు ప్రభుత్వం పూర్తిగా ఆదుకుంటుందని తెలిపారు. మృతిచెందిన కుమారికి రూ.5 లక్షల నష్టపరిహారం అందజేస్తామని బాధిత గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని ఆమె తెలిపారు. ఆ గ్రామంలో ఉన్న 33 గిరిజన కుటుంబాలకు అవసరమైన నిత్యవసర వస్తువులు ఇతర సదుపాయాలు కల్పిస్తామన్నారు. నాలుగు పశువులు, 70 మేకలు, 60 కోళ్ళు మృతి చెందాయని, వాటికి కూడా నష్ట పరిఅహారం అందిస్తామన్నారు. చింతపల్లి సీలేరు ప్రధాన రహదారిని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాలు చేపడతామన్నారు. ఈ రహదారి వద్ద కొండ చర్యలు విరిగిపడటం రహదారి ధ్వంసం కావడం వల్ల సుమారు 32 వేల మంది ఆదివాసీలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి తక్షణమే చింతపల్లి - సీలేరు 40 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. గత పాలకుల తప్పిదాలు మనకు శాపంగా మారాయి అన్నారు. వర్షాల వల్ల జ్వరాలు ప్రభలే అవకాశం ఉందని, ఆదివాసులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ పర్యటనలో మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, ఎస్పి ఆమిత్ బర్దర్, ఐటిడిఎ పిఒ వి. అభిషేక్, ఎఎస్పి ధీరజ్, మాజీ మంత్రి కే. శ్రావణ్ కుమార్, మాజీ ఎంఎల్ఎ గిడ్డి ఈశ్వరి ఇతర అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో తుఫాన్ ముందస్తు చర్యలపై కలెక్టర్, ఎస్పీలు మంత్రికి వివరణ

విశాలాంధ్ర-పార్వతీపురం : గత మూడు రోజులుగా సంభవించిన తుఫానులను ఎదుర్కోనుటకు జిల్లాలో అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టినట్లు కలెక్టరు ఎ.శ్యామ్‌ప్రసాద్, జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డిలు తెలిపారు. మంగళవారం రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖమంత్రి వంగలపూడి అనిత విశాఖపట్నం కలెక్టరు కార్యాలయం నుండి కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా పార్వతీపురం మన్యం కలెక్టరు, ఎస్పీలు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరు ఎ.శ్యామ్‌ప్రసాద్ జిల్లాకు సంబంధించిన వివరాలు తెలియజేస్తూ జిల్లాలో ఒక మేజరు నీటిపారుదల ప్రోజెక్టు, నాలుగు మీడియం ప్రోజెక్టులు ఉన్నాయని వాటి సామర్ధ్యానికి లోపల నీటినిల్వలు ఉన్నాయని తెలిపారు. ఒరిస్సా రాష్ట్రంలో వర్షాలు పడుతున్నాయని వాటిమూలంగా నీటి ప్రవాహం పెరిగే అవకాశమున్నట్లు తెలిపారు. ముందు జాగ్రత్తగా నదీపరివాహక ప్రాంతాల లోని ప్రజలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. జిల్లాలో వర్షాలకు సంబంధించి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. వర్షాలకు 134 ఎకరాలలో పండ్లతోటలు, 24 ఎకరాలలో పంటలకు నష్టం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రం, మండల కేంద్రాలలో కంట్రోల్ రూం లను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. మారుమూల, గిరిశిఖర గ్రామాలలో గల గర్భిణీలను గర్భిణీ వసతిగృహాలకు తరలించినట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. జిల్లాలో రెండు రాష్ట్ర రహదారులు, కూనేరు-రామభద్రపురం రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నాయని, వాటికి వెంటనే మరమత్తులు నిర్వహించవలసి ఉందని, ప్రభుత్వానికి అంచనాలతో ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాన్ని సాలూరులో సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. గణేష్ విగ్రహ నిమజ్జనం చేయుటకు అవసరమైన ఏర్పాట్లు చేయడమైనదని, నిమజ్జన ప్రదేశాలలో గజఈతగాళ్లను సిద్దం చేసామని, నీటిలో దిగకుండా భక్తులకు, మండపాల నిర్వాహకులకు ముందస్తు సూచనలు చేసినట్లు తెలిపారు. జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఎస్.వి. మాధవరెడ్డి మాట్లాడుతూ పాచిపెంట, సాలూరు, కొమరాడ మండలాలలో ఎగువ కురిసిన వర్షాలకు గెడ్డలు ఆకస్మికంగా పొంగుతున్నా యని, ఇటీవల పాచిపెంట మండలంలో హర్యానా రాష్ట్రానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు గెడ్డలో కొట్టుకుపోయి చనిపోయారన్నారు. ఇటువంటి సంఘటనలను నివారించుటకు గెడ్డలపై గల కల్వర్టులు ఎత్తును పెంచాలని తెలిపారు. గెడ్డలు పొంగిన సందర్భంలో తాత్కాలిక చర్యగా అక్కడ ప్రజలు రాకపోకలు జరుపకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గణేష్ విగ్రహాల నిమజ్జనానికి ఎటువంటి యిబ్బందులు తలెత్తకుండా పోలీసు శాఖ నుండి ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఎస్.పి. తెలిపారు.

జీఓ 85కి వ్యతిరేకంగా ప్రభుత్వ పిహెచ్‌సి వైద్యుల సమ్మె

విశాలాంధ్ర-పార్వతీపురం/సీతానగరం : ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలవైద్యులు జి ఓ 85కి వ్యతిరేకంగా తమ ఆందోళనను వ్యక్తం చేస్తూ సోమవారం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ గొల్లపూడికి అధికారిక నోటీసు అందజేసి ఈ జీవోను అన్యాయంగా పరిగణించి మంగళవారం నుండి సమ్మె ప్రారంభించామని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు తెలిపారు. వైద్యుల మాటల ప్రకారం ఈ జీఓ ద్వారా తమ మూడేళ్ల సర్వీసు అర్థం లేకుండా పోయిందన్నారు. ఇలా అకస్మాత్తుగా జీవోను మార్చడం అన్యాయమని, తమ వృత్తి ప్రగతికి తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. గత రెండు నెలలుగా జీవో 85 రద్దు చేయమని అందరి అధికారులకు, శాసనసభ్యులకు అర్జీలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి సమాధానం రాలేదని వైద్యులు నిరాశ వ్యక్తం చేశారు. కొవిడ్-19 సమయంలో మా జీవితాలను ప్రమాదంలో పెట్టి సేవలు అందించినప్పటికీ, ఇప్పుడు జీఓ 85 ద్వారా పీజీ అవకాశాలు తగ్గించడం అన్యాయ మని, ఇది ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సేవలను ప్రభావితం చేస్తుందని అన్నారు.

ఆందోళన ప్రణాళికలు ఇలా... మొదటి రోజు మంగళవారం విధులు నిర్వహిస్తూ, నిరసనగా వైద్యులు నల్ల బ్యాడ్జీలను ధరిస్తామని తెలిపారు. ఈనెల 11, 12తేదీల్లో సేవలలో అంతరాయం లేకుండా నిరసన కొనసాగుతుందన్నారు. ఈరెండు రోజుల ప్రభుత్వ చర్చల కోసం ఎదురు చూస్తామని తెలిపారు.ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించనిచో ఈనెల 13న పిహెచ్‌సి వైద్యులు అత్యవసర సర్వీసులను మినహాయించి, అన్ని రిపోర్టింగ్‌లు, విసి, టిసి, అధికారిక కమ్యూనికేషన్ లు నిలిపివేస్తామని తెలిపారు. ఈనెల 14న పిహెచ్‌సి సేవలు కేవలం అత్యవసర వైద్య సేవలకు మాత్రమే పరిమితం చేయబడతా యన్నారు. ఈనెల 15న 'చలో విజయవాడ' ర్యాలీ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయం వద్ద జరుగుతుందన్నారు. ఈనెల 16నుండి జీఓ 85రద్దు చేసేవరకు నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభం అవుతుందన్నారు. ఇంతకాలం నిరసనలు, అర్జీలు ఇచ్చినా ప్రభుత్వం స్పందించక పోవడంతో మంగళ వారం విడుదలైన నీట్ పీజీ కౌన్సెలింగ్ నోటిఫికేషన్ తరువాత వైద్యులు ఇలానే కొనసాగడం సాధ్యం కాక సమ్మెకు దిగవలసిన పరిస్థితి ఏర్పడిందని పలువురు వైద్యులు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జీఓ 85ని రద్దు చేయాలని, వైద్యుల సమస్యలను పరిష్కరించ దానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం వైద్యులు కోరుతున్నారు. ఇదిలాఉండగా సీతానగరం, పెదంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు ఉషారాణి పావని రాధాకాంత్ లు నల్ల బ్యాడ్జీలు ధరించి వైద్య సేవలు అందించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇదేవిధంగా నల్ల బ్యాడ్జీలు ధరించి సేవలు అందించినట్లు తెలిపారు.

శిధిలావస్థకు చేరిన పెదరామగెడ్డ బ్రిడ్జి

ఎంపీడీవో గీతాంజలి పరిశీలన
విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-సీతంపేట: మండలం పెదరామ వంతెన శిధిలావస్థకు చేరిందని కథనం విశాలాంధ్రలో మంగళవారం ప్రచురితమైన నేపధ్యంలో సీతంపేట ఎంపీడీవో గీతాంజలి శిథిలావస్థ బ్రిడ్జినీ అధికారులతో పరిశీలించి మరమ్మత్తుల నిమిత్తము కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది అని తెలిపారు. పిఐయు డిపార్ట్మెంట్ తరపునుంచి ఏఈ గౌరీ శంకర్ బ్రిడ్జ్ మరమ్మత్తులు నిమిత్తము కలెక్టర్ కి పూర్తి వివరాలు తెలియజేసి ఉన్నారు త్వరలో మరమ్మతులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. పెదరామ సర్పంచ్ తిరుపతిరావు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు భారీ వాహనాలు ఆ వైపుగా రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుని అవగాహన బోర్డులు పెట్టడం జరిగిందని అన్నారు.

ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: విజయవాడ ముంపు ప్రాంతాల్లో ప్రాంతాల్లో సహాయక చర్యల్లో నిమగ్నమై బాధితులకు, బాధితులకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే విజయ చంద్ర ముంపు ప్రాంతంలో పర్యటిస్తున్నారు. విజయవాడ చేరుకొని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించి బాధితల ఇబ్బందులు తెలుసుకున్నారు. వైద్యం, తాగునీరు ఆహారం,నిత్యావసర సరుకులు తదితరవి అందేలా ఇంటింటికి వెళు న్నారు ఆపద సమయంలో బాధితుల పాలిట తండ్రి పాత్రలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలుస్తున్నారని బాధితులకు ఎమ్మెల్యే వివరించారు. విశాఖలో హుద్ హుద్ తుఫాన్ సమయంలో అహర్నిశలు కష్టపడినట్లే 75 ఏళ్ల వయసులోనూ విజయవాడ వరద బాధితులకు అండగా నిలిచారని ఎమ్మెల్యే విజయ్ చంద్ర వివరించారు.ఎమ్మెల్యేలు, మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ ఇతర శాఖ అధికారులు ప్రజల చెంతకు వెళ్లాలని ఆయన ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. వరదలు వచ్చినప్పటి నుంచి బాబుగారు పగలు, రాత్రి అన్న తేడా లేకుండా జోరు వానలో ఉప్పొంగే గెడ్డలు వాగులను లెక్క చేయక బాధితులకు అండగా నిలిచారని అన్నారు.రాత్రిపూట బస్సుల్లో పడుకుని తెల్లవారేసరికి బాధితులను పరామర్శించేందుకు వెళ్లి వారికి కావలసినన్నిటిని అందించే చర్యలు చేపట్టారని ఇటువంటి ముఖ్యమంత్రి ని మునుపెన్నడు చూడలేదని ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.

విజయవాడ తుఫాన్ బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-సీతానగరం : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పార్వతీపురం ఎంఎల్‌ఏ బోనెల విజయ్ చంద్ర సోమవారం విజయవాడ వెళ్ళారు.మంగళవారం నుండి ఆయన తుపాన్ బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి అందజేస్తున్న సహాయక చర్యలను పర్యవేక్షనతోపాటు ఆయన చేతుల మీదుగా కూడా సహాయక కార్యక్రమాన్ని నిర్వహించారు.

విజయవాడ వరద బాధితులకు సీపీఐ విరాళాల సేకరణ

విశాలాంధ్ర-పాలకొండ : విజయవాడ వరద బాధితులకు సహాయార్థం సిపిఐ పార్వతీపురం మన్యం జిల్లా సమితి ఆధ్వర్యంలో పాలకొండ పట్టణంలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు విరాళాల సేకరణ జరిగింది. పట్టణములో సిపిఐ చేపట్టిన విరాళాల సేకరణకు దాతల వారి స్థాయిని బట్టి సహాయం రూ. 10,100/- అందించారు. సేకరించిన విరాళాలను రాష్ట్ర పార్టీకి పంపించడం జరిగింది. రోడ్డును పోయే పాదాచార్యులు, చిన్నా, పెద్ద తేడా లేకుండా షాప్ యజమానులు,వ్యాపార వర్గాలు సాయం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కూరంగి మన్మథ రావు మాట్లాడుతూ ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు తోటి ప్రజలను మానవత్వ దృక్పథంతో సహాయం అందించడం ద్వారా వారికి మనో నిబ్బరం కల్పించినట్టు అవుతుందని తెలిపారు. సహాయ కార్యదర్శి తోట జీవన్న మాట్లాడుతూ తుఫాన్లు కాలంలో సహజంగా ఇలాంటి ఘటన జరుగుతున్నప్పుడు మేమున్నాము అంటూ సహాయం అందించడం ద్వారా వారికి ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చిన వారు అవుతాం అని తెలిపారు. తుఫానులు సమయములో ఉన్నపాలంగా నదులు,వాగులు పొంగి పొర్లడం సహజమని కానీ కొన్ని మానవ తప్పిదాలు వల్ల నేడు ఈ తప్పిదాలు రెట్టింపు అవుతున్నాయని దానికి ఉదాహరణ విజయవాడ ముంపుకు గురవడం అని నియోజకవర్గ కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఆక్రమణలు, అక్రమ కట్టడాలు ఇలాంటి విపత్కాల పరిస్థితుల్లో ప్రజలను మరింత అతలాకుతలం చేస్తాయని మరోసారి రుజువైందని అన్నారు. ఈ సమయంలో బాధితులను ఆదుకోవడం పౌరులుగా మన బాధ్యతని ఆయన సహాయ సహకారాలు అందిస్తున్న వారికి అప్పలనాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు గురుబిల్లి సూరయ్య, సమితి సభ్యులు పువ్వుల ప్రసాదు, కే త్రినాథ, జి త్రినాథ, పార్టీ సభ్యులు మోహన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నీటమునిగిన పంటలను ఏఓ పరిశీలన

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని పలు గ్రామాల్లో నీట మునిగిన పంటను తుఫాను కారణంగా ముంపుకు గురైన పంటలను మండల వ్యవసాయ అధికారి ఎస్ అవినాష్ మంగళవారం నాడు పరిశీలించారు. నష్టం పెద్ద ఎత్తున జరిగితే దీనికి సంబంధించి ఆయా గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులు అంచనాలు వేయాలన్నారు. పలు గ్రామాల్లో ఈ కేవైసీ కూడా పరిశీలించారు. గ్రామ వ్యవసాయ సచివాలయ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండే ప్రభుత్వం ఆదేశించిన విధంగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

Palakonda Nagar Panchayat
E-PROCUREMENT TENDER NOTICE
("GENERAL FUND 2024-2025 - Supply and Delivery of LED street lights for the purpose of Street lighting advance in Stock for ward No:01 to 20 in Palakonda Nagar Panchayat")
Roc.No. 246/2024/E1/General fund Date: 10-09-2024.
www.apeprocurement.gov.in
IFB NO / Nit No :134/2024/E1-PNP Dt.10-09-2024.

Bid Document Down load Start Date & Time	11.09.2024	10.00 AM
Bid Document Down load End Date & Time	18.09.2024	05.00 PM
Last Date & Time for Receipt of Bids	18.09.2024	05.30 PM
Bid Openinng Date & Time	18.09.2024	05.31 PM

Contact Details : Cell No. 9849944722, 9032439484, palakondanp1@gmail.com, palakondanp@gmail.com, http://tender.ap eprocurement.gov.in
Municipal Commissioner
Palakonda Nagar Panchayat

విమర్శలకు తావివ్వద్దు

స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

విశాలాంధ్ర-వీరఘట్టం : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ నెల 12వ తేదీ నుండి నిర్వహిస్తున్న మండల స్థాయి స్కూల్స్ క్రీడ పోటీల్లో విమర్శలకు తావివ్వకుండా క్రీడలు నిర్వహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సుంభోరా వ్యాయమ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం పకడ్బందీగా క్రీడలు నిర్వహించడంతోపాటు అధిక సంఖ్యలో 14, 17 అండర్ బాల బాలికలు పాల్గొని విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా వ్యాయామ గౌరవ అధ్యక్షులు యం. రామకృష్ణ, ఎస్పై రమణ, మండల వ్యాయమ ఉపాధ్యాయులు ఎస్ ఉమామహేశ్వరరావు, వి.రాజేంద్ర, టీ.మధు, ఎస్.పద్మరాజు ,కే సాల్మన్ రాజు, తదితర వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన మండల నాయకులు

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మారేడుమిల్లిపోలీస్ స్టేషన్ కి కొత్తగ వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ సి హెచ్ గోపాలకృష్ణని మంగళవారం మారేడుమిల్లి మండల కూటమి సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసిసారు. ముందుగా మండల కూటమి నాయకులు సర్కిల్ ఇన్స్పెక్టర్‌ని శాలువా తో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారేడుమిల్లి ఎస్ ఐ రాము,టీడీపీ మండల ప్రెసిడెంట్ గురుకు శేషుకుమార్, జనసేన మండల ప్రెసిడెంట్ మళ్ళా దుర్గా ప్రసాద్, మాజీ టీడీపీ మండల అధ్యక్షుడు బిశెట్టి అప్పాజీ, టీడీపీ ఉపా ధ్యక్షుడు దూడ సువర్ణ కుమార్, ఉపాధ్యక్షుడు కర్రీ సన్యాసి రెడ్డి, ఎంపీటీసీ కోరగాని సువర్ణ రాజు, టీడీపీ మండల కో ఆర్డినేటర్ పాము రాంబాబు, జనసేన యూత్ అధ్యక్షుడు బిశెట్టి సత్య, పి. రాము, డి. రత్నకర్, కె. వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

గుమ్మగెడ్డ రిజర్వాయర్‌ను అధికారులు పరిశీలన

విశాలాంధ్ర-సీతంపేట : మండలం గోమది పంచాయతీ సమీపంలో గల గుమ్మ గెడ్డ రిజర్వాయర్ కుగేటు లేకపోవడం వల్ల నీరు వృధా గ పోతుందని ఐటిడిఏ ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు డిఈ నారాయణ, అసిస్టెంట్ ఇంజనీర్ నాగేంద్ర, పరిశీలించి చెప్పడం జరిగింది అని పంటలకు ఎటువంటి నష్టం జరగలేదని ఎంపీడీవో గీతాంజలి తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా ఈ గేట్ లేకపోవడం వల్ల వర్షాకాలంలో రిజర్వాయర్ నుండి వృధాగా నీరు పోతుందని గ్రామస్తులు గ్రామసభలో కూడా ఈవిషయంపై చర్చించడం జరిగిందన్నారు. కలెక్టర్ అనుమతితో ఈ రిజర్వాయర్‌కు వేసవికాలంలో గేటు ఏర్పాటు చేయటానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని, ఎంపీడీవో తెలిపారు.ఈ పరిశీలించిన బృందంలో ఎస్పై జగదీష్ నాయుడు మరియు టిడిపి నాయకుడు బి. చంద్రావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బాబురావు, విలేజ్ సర్వేయర్ బలరాం, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్యామ్, సచివాలయ సిబ్బంది చిన్నారావు మరియు గ్రామస్తులు గుమ్మ గెడ్డ రిజర్వాయర్ కాలువ దగ్గరకు వెళ్లడం జరిగింది అని తెలిపారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ /బెలగాం : విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వంగంలో ఉంచాలని కోరుతూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ, కలెక్టర్ ఆఫీస్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి తులసీరాం మాట్లాడుతూ గతంలో స్టీల్ ప్లాంట్ 120 శాతం రేటింగ్ సామర్థ్యంతో ఉత్పత్తి అయిందని, ఇప్పుడు ముడి సరుకు ఇవ్వకపోవడం వలన 50 శాతం స్టీల్ తయారు అవుతుందని, పూర్తి స్థాయిలో ముడి సరుకు ఇస్తూ కూటమి ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం ప్రైవేటీకరణ ఆపి ప్రభుత్వంగంలో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, జిల్లా శ్రామిక మహిళా సభ్యులు వి. ఇందిరా, పట్టణ పౌర సంక్షేమ సంఘం సభ్యులు బి. సూరిబాబు, సంచాన ఉమామేశ్వరావు, సిఐటియు సభ్యులు బాలరాం, కృష్ణ, గిరిజన సంఘం నాయకులు రాము, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పండు, సిఐటియు సభ్యులు పాల్గొన్నారు.

ఈ-పంటపై ఈకేవైసీ త్వరగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర-పాచిపెంట : రైతులు పండించిన అన్ని పంటలను ఈనెల 15వ తారీకు లోగా ఈ పంటలో నమోదు చేసి ఈ కేవైసీ పూర్తి చేయాలని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు గురువు నాయుడుపేట సరైయవలస రైతు సేవ కేంద్రాల పరిధిలో పంటల నమోదు మరియు ఈ కేవైసీ కార్యక్రమాన్ని పరిశీలిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామ వ్యవసాయకులను ఆదేశించారు. రైతులు కూడా విధిగా రైతు సేవా కేంద్రాల లో సంప్రదించి తమ యొక్క పంటల నమోదు సరిగా ఉన్నది లేనిది తెలుసుకోవాలని కోరారు .పొరపాట్లు దొర్లితే ఇప్పుడే సరిదిద్దుకునే అవకాశం ఉందని తెలిపారు. ద్రవ జీవామృతం తయారీ విధానంపై అవగాహన కల్పించారు. బైలి గుడ్డి గ్రామంలో రైతు గుంట కృష్ణ వేసిన ఏటీఎం కూరగాయల మోడలు ను పరిశీలించి అనంతరం 200 లీటర్ల ద్రవ జీవమృతాన్ని తయారు చేశారు రెండు కేజీల పప్పుల పిండి 20 లీటర్ల ఆవు మూత్రం పిడికెడు పుట్ట మట్టి 25 లీటర్ల నీటిలో కలిపి 15 తాటిపళ్ల గుజ్జును బెల్లానికి బదులుగా వేసుకుని వారం రోజులు పొద్దున్న సాయంత్రం సవ్య దిశలో కలుపుతూ ఒక ఎకరానికి నీటిలో పారించిన లేదా మొక్క మొదట్లో వేసుకున్నట్లయితే నేల స్వభావం మెరుగుపడి పంటకు అన్ని రకాల పోషకాలు అందుతాయని అన్నారు.ఆరోగ్యవంతమైన పంట ఎలాంటి రసాయనాలు లేకుండా పండించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు గణేష్, సాయి గణేష్ ప్రకృతి సేద్య సిఆర్పి సూర్యారావు ఐసిఆర్పి సుకరమ్మ రైతులు పాల్గొన్నారు.

చాత్రపల్లి బాధితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి : ఆదివాసి పార్టీ

విశాలాంధ్ర- జీకే విధి : గత కొన్ని రోజుల నుండి విపరీతంగా వర్షాలు కురుస్తున్న నేపాధ్యంలో అతలాకుతలామైనా ఆదివాసి ప్రాంతాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఒక ప్రకటనలో కోరారు.గత కొన్ని రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా మైదాన ప్రాంతమే కాకుండా మన్య ప్రాంతం కూడా తీవ్రమైన నష్టానికి గురైంది.ఈ వర్షాల కారణంగా మన్యంలో కొండ చరియలు విరిగిపోవడంతో కొంతమంది చనిపోవడం, మరికొందరు తీవ్ర గాయాలు పాలవ్వటం, చాలామంది ఇల్లులు ధ్వంసం కావడం, పంట పొలాలు మునిగిపోవడంతో పాటు మన్యంలో బ్రిడ్జిలు కూలిపోవడం, రహాదారులు ధ్వంసమౌడం జరిగింది. దాంతో ఆదివాసి ప్రాంతం తీవ్ర నష్టానికి గురైందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంతంలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి వరదల వలన నష్టపోయిన ఆదివాసీలకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని, అలాగే మన్యంలో బ్రిడ్జిలు, రహదారులు పోయిన చోట మరమ్మతులు చేయించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆదివాసులు కూడా ఇలాంటి విపత్తర సమయంలో జాగ్రత్తగా ఉండాలని,ఒకరికి ఒకరు సహాయం చేసుకోలేని పరిస్థితి వచ్చిందని,దేశం మొత్తం మీద ఇలాంటే పరిస్థితులే ఉన్నాయి. కనుక ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

అతిసార ప్రబలిన చింతలూరులో వైద్య శిబిరం

అతిసార రోగులకు మెరుగైన వైద్యం అందించిన లంబసింగి వైద్యాధికారి

విశాలాంధ్ర-చింతపల్లి : మండలంలోని పెద బరడ పంచాయతీ చింతలూరులో అతిసారా ప్రవీణ్ నేపథ్యంలో లంబసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వైద్య సిబ్బంది ఆ గ్రామంలో మంగళవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అతిసారా ప్రబలిన రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు లంబసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దినేష్ కుమార్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సుమారు 80 మంది గిరిజనులకు వైద్యపరీక్షలు నిర్వహించామన్నారు. గ్రామంలో తాగునీటి పరిక్షలు నిర్వహించేందుకు నమూనాలు సేకరించామన్నారు. ప్రస్తుతానికి గ్రామంలో అతిసార అదుపులో ఉందన్నారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, వేడి పదార్థాలను మాత్రమే భుజించాలని, వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని గ్రామస్తులకు సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి రిబికా, ఏఎన్ఎం సోములమ్మ, హెచ్ఎస్ పడాల్, హెచ్ఏ మల్లేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వాగుల వద్ద కూలిన చెట్లు తొలగింపు

విశాలాంధ్ర-వై.రామవరం: వర్షాలకు వాగుల వద్ద ప్రధాన రహదారుల్లో కూలిన చెట్లు తొలగింపు చర్యలను ఎంపీడీవో కె.బాపన్నదొర మంగళవారం చేపట్టారు. వై.రామ వరం యార్లగడ్డ మధ్య బండిగడ్డా సింగవరం ల మధ్య ఉన్న వంతెనల వద్ద చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆనంద రావు,ఎంపీటీసీ శుభ లక్ష్మి,పంచాయితీ కార్యదర్శి భార్గవ చరణ్, వీఆర్వోఓ విఏఓలు పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలకు ఐదువేల విరాళం అందజేత

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని బగ్గందొరవలసలో వినాయకుని ఉత్సవాలు నిమిత్తం గ్రామ యువతకు మాస్ సేవా సంస్థ అధినేత, మండల బిజెపి అధ్యక్షుడు బాలు యాదవ్ రూ.5,000లను అందజేశారు. ప్రజల్లో, యువతలో ఆధ్యాత్మికభావం రోజు రోజుకి పెరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మహిళలు, యువత పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం

విశాలాంధ్ర-సీతంపేట : ఐటిడిఏ పరిధిలో గల సిరికొండ జిపిఎస్ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల ఉపాధ్యాయురాలు జి. గౌరమ్మ కు సెప్టెంబర్ 5 గురుపూజోత్సవ దినోత్సవం రోజున పార్వతీపురం మన్యం జిల్లా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న నేపథ్యంలో మంగళవారం పాఠశాలలో ఐటీడీఏ డిప్యూటీ ఈవో నారాయుడు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయురాలుగా ఎంతోమంది విద్యార్థులకు ఉన్నతంగా విద్యా బోధన అందించి అనేకమంది విద్యార్థు లో ఉన్నతమైన చదువుల్లో అనేక ఉద్యోగాల్లో ఉన్నారని తెలిపారు. సన్మాన కార్యక్రమంలో అర్జున దొర, యుటిఎఫ్ కే. కృష్ణారావు, సిఆర్పి గౌరి నాయుడు పాల్గొన్నారు.

కూలిన ఇంటి గోడ... తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఆస్తి, పంట నష్టాలతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రం దుంబ్రిగుడ గ్రామంలోని సోమవారం రాత్రి కురిసిన వర్షంతో కమ్మిడి కొండలరావు అనే గిరిజనుడి పెంకుటిల్లు గోడ కూలిపోయింది సామాగ్రిలు మట్టిలో కూరుకుపోయాయి. బాధిత గిరిజనుడు కుటుంబీకులతో కలిసి నిద్రిస్తుండగా గోడ కూలిపోయింది. గోడ కూలిన ప్రమాదం నుంచి సురక్షితంగా బాధిత కుటుంబీకులు బయటపడ్డారు. అధికార యంత్రం స్పందించి ఆదుకోవాలని బాధితుడు కోరారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

విశాలాంధ్ర-అనంతగిరి : మండలంలో ఘనంగా వినాయక గణపత్తి నందడిలు నిర్వహిస్తున్న నేపథ్యంలో మారుమూల పెదకొట పంచాయతీ పోడెల్తీ గ్రామంలో వినూత్న రీతిలో వైభవంగా ఘనంగా వినాయక చవితి నిర్వహించారు. యూత్ కమిటీ సబ్యులు టీ షార్టులు దారించి గణనాథునీ బారీ ఊరేగింపు నిర్వహించాడమే కాకుండా కమిటీ సభ్యులు తయారు చేసిన లడ్డు 516, రూపాయలకు వంతల, బాలేశ్వరరావు దక్కించుకునటు యూత్ కమిటీ ప్రెసిడెంట్ బుజ్జి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అబ్బాయి నాయుడు, ఈశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

మృతుని అంత్యక్రియలకు జమాల్‌ఖాన్ ట్రస్ట్ చేయూత

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: మండలంలోని రేఖపల్లి గ్రామంలో మంగళవారం జల్లారపు కొండబాబు అను వ్యక్తి సహజం మరణం చెందారు. ఇతనికి ఎటువంటి ఆధారం లేదు కళ్ళు కనపడవు వికలాంగుడు అంత్యక్రియలు చేయడానికి జెకెసిటి జమాల్ ఖాన్ ట్రస్ట్ సభ్యులు తెలుసుకొని ఘటన స్థలానికి వెళ్లి చూసి పరామర్శించి ట్రస్ట్ సభ్యుల ద్వారా 5000 రూపాయలు అంత్యక్రియల సహాయార్థం అతని మనవరాలు గద్దం నాగలక్ష్మి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో జెకెసిటీ ట్రస్ట్ సభ్యులు సర్ఫరాజ్, ముత్యాల సిద్ధు, పెట్ల ముత్యాలరావు, అప్పన్న, మల్లికార్జునరావు, యం.డి రహీం, రేవ సింహాచలం, జె.రాంబాబు, గద్దం కృపారావు పాల్గొన్నారు. ఆర్థిక సహాయాన్ని అందించి నందుకు గ్రామ ప్రజలు జల్లారపు శివాజీ, వెంకట నరసయ్య గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

17న పాలకొండలో మెగా జాబ్ మేలా : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : ఈనెల 17వ తేదీన జిల్లాలోని పాలకొండలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధికల్పనలో భాగంగా పది, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్, ఎంఎస్సీ విద్యార్హతలు కలిగి, 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు అర్హులన్నారు. జాబ్ మేళా 17వ తేదీ ఉదయం 9 గంటల నుండి పాలకొండ శ్రీసత్యసాయి డిగ్రీ కళాశాలలో జరుగుతుందన్నారు. ఈ మెగా జాబ్ మేలాకు 16 కంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నారని, 1050 పోస్టులు ఆయా కంపెనీలలో భర్తీ చేస్తున్నారని తెలిపారు. మేలాలో పాసి సెట్టర్ బిజినెస్ సొల్యూషన్స్, ఆల్ సెట్ బిజినెస్ సొల్యూషన్స్, ఎంఎన్ సి కంపెనీ, డెక్కన్ ఫైన్ కెమికల్స్, పానసోనిక్ లైఫ్ సొల్యూషన్స్, హెటిరో డ్రగ్స్, వింటా ల్యాబ్స్, వశిష్ఠ లైఫ్ సైన్సెస్, పేటియం, అడికో, ముత్తూట్ ఫైనాన్స్, టీం లీజ్ (ఎస్ బిఐకార్డ్స్), అపోలో ఫార్మసీ, నవత ట్రాన్స్పోర్ట్, ఫ్లిప్ కార్డ్, కె ఎల్ గ్రూప్ - అమెజాన్ కంపెనీ లు పాల్గొంటున్నాయని చెప్పారు.ఈ కంపెనీలు కస్టమర్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్, ప్రొడక్షన్ కెమిస్ట్, ట్రైనీ కెమిస్ట్, ట్రైనీ ఆపరేటర్, ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్, పికింగ్ అండ్ ప్యాకింగ్, ప్రొబేషనరీ ఆఫీసర్, టెలి కాలర్స్-ఎగ్జిక్యూటివ్, ఫార్మసిస్ట్, రిటైల్ ట్రైనీ అసోసియేట్, ఫార్మసీ అసిస్టెంట్, డ్రైవర్, క్లర్క్, వెహికల్ హెల్పర్ తదితర పోస్టులను భర్తీ చేస్తున్నారని ఆయన వివరించారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు తమ వివరాలను స్కిల్ యూనివర్స్ ఏపీ ఎస్ఎస్ డిసి వెబ్ సైట్‌లో విధిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. రిఫరెన్స్ నెంబర్‌తో పాటుగా రెస్యూమే, ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్, జెరాక్స్, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటలకు జాబ్ మేలా జరుగు ప్రదేశంలో హాజరు కావాలన్నారు. వివరాలకు 6301275511, 7993795796 ఫోన్ సంబర్లకు సంప్రదించవచ్చన్నారు.

దెబ్బతిన్న పంట పొలాల్లో ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు పర్యటన

విశాలాంధ్ర-జి కే వీధి : తుపాన్ ప్రభావం వల్ల గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జీ.కే వీధి మండలం ముంపు ప్రాంతాలను శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు కాలినడకతో వెళ్లి నష్టపోయిన పంటపొలాలకు కొట్టుకుపోయిన రహదారులు పలుచోట్ల పర్యటించారు. సప్పార్ల, చత్రాపల్లి, గ్రామాల్లో వరద ఉధృతి పెరగడంతో కొన్ని ఇల్లులు కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులకు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మరణించిన కుటుంబ సభ్యులకు మండల నాయకులు ద్వారా ఆర్థిక సాయం అందించారు. శాసన సభ్యులు ఆదేశాల మేరకు మండల నాయకులు పర్యటించి బాధిత కుటుంబాలకు పరామర్శించి ధైర్యం చెప్పారు. శాసన సభ్యులు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకొని బాధితులకు ఆర్థిక సహాయం చెల్లించాలని అధికారులకు కోరారు, కొట్టుకుపోయిన రోడ్లు. బ్రిడ్జిలు కల్వర్టులు. మరమత్తులు చేపట్టాలి. భారీగా నష్టపోయిన పంటపొలాలు రైతులకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులతోపాటు జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి, చింతపల్లి ఎంపీపీ కోరభు అనుష దేవి, చింతపల్లి జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, వైసిపి జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరిప్రసాద్, పిఎసిఎస్ చైర్మన్ వి.అరుణ్ కుమార్.ఎంపీటీసీ ఈశ్వరమ్మ, వైసీపీ నాయకులు ఎ.అంజి, కంకిపటి ప్రసాద్, కొర్ర బాబీ, రమణమూర్తి, చందు, మండల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మంచి, చెడులను గురువులు, తల్లిదండ్రులే వివరించాలి : రూరల్ సిఐ రామకృష్ణ

విశాలాంధ్ర-సాలూరు: ఉపాధ్యాయులే కాక తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల బాధ్యత తో మెలిగినప్పుడే విద్యార్థులు సత్ఫలితాలు సాధిస్తారని రూరల్ సిఐ రామకృష్ణ అన్నారు.మంచి చెడులను వివరించాలన్నారు.పిల్లలు సరైన మార్గంలో పెరగడానికి అవసరమైన భౌతికవాతావరణాన్ని, మానసిక స్వేచ్ఛను తల్లిదండ్రులు కల్పించాలన్నారు. మంగళవారం మండలంలో మామిడిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులకు విద్య ఆవశ్యకత, విద్యార్థుల ఎదుగుదలకు తల్లిదండ్రులు సహకారం, ర్యాగింగ్ నిరోధక చట్టం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చెడు వ్యసనాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు పిల్లలను తల్లిదండ్రులు గమనించాలన్నారు. ర్యాగింగ్ అనే విష సంస్కృతి విద్యా వ్యవస్థలలో లేకుండా విద్యార్థులే తరిమికొట్టాలన్నారు. ర్యాగింగ్ వద్దు చదువే ముద్దని తెలిపారు.తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాలని అలాకాకుండా మానసికంగా వారిని ఇబ్బంది పెట్టడం వంటివి ప్రవర్తిస్తే ర్యాగింగ్ కిందకు వస్తుందన్నారు. ఇటువంటి సంఘటనలకు పాల్పడితే కఠిన చట్టాలు ఉన్నాయని దానివలన విద్యార్థి జీవితం నాశనమవుతుందన్నారు. నేటి ఆధునిక యుగంలో పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తగ్గడంతో పిల్లలు సులువుగా చెడు వ్యసనాలకు దగ్గరవుతున్నారన్నారు. తల్లిదండ్రులు దైనందిన పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ పిల్లలను కనిపెడుతూ వారిని సక్రమ మార్గంలో పయనించేలా చూడాలన్నారు. విద్యార్థి దశలనే క్రమశిక్షణ, మంచి నడవడిక కలిగిఉంటే జీవితంలో ఉన్నతంగా ఎదుగుతారన్నారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచు కొని వాటిని అందుకునేలా కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. విద్య ఆవశ్యకతను వివరించారు. సైబర్ నేరాల జోలికి పోకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆడవారిపట్ల గౌరవ భావంతో మెలగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ కనకల రవణమ్మ,వైస్ చైర్మన్ శ్రీనివాసదేవ్, గ్రామ పెద్దలు సువ్వాడ రామకృష్ణ, పొట్నూరు రమణ, ఉపాధ్యాయులు, రూరల్ ఎస్సై నరసింహమూర్తి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చింతలూరులో ప్రబలిన అతిసార వ్యాధి

గత వారం రోజుల్లో ఇద్దరు గిరిజనులు మృతి
ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న మరో ఐదుగురు

విశాలాంధ్ర-చింతపల్లి : మండలంలోని పెదబరడ పంచాయతీ చింతలూరు గ్రామంలో అతిసార ప్రబలి గిరిజన యువకుడు మృతి చెందాడు. పలువురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గ్రామానికి చెందిన కొర్రా రాము, కొర్రా అర్జునరావు లు గత రెండు రోజులుగా వాంతులు విరేచనాలతో బాధపడుతున్నారు. ఈనెల 9న కుటుంబసభ్యులు చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. చింతపల్లి వైద్యులు ప్రథమ చికిత్సను అందించి నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కొర్రా రాము(35) మృతిచెందాడు. గత వారం గ్రామంలో గెమ్మెల రాంబాబు(36), కొర్రా ప్రకాష్(30)లు వాంతులు విరేచనాలుతో మృతి చెందారు. మరో ముగ్గురు కొర్రా లక్ష్మణరావు, గేమ్మెల శాంతి, సంపరి రూపా చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. వీరందరికీ వాంతులు, విరేచాలు రావడం, రక్తపోటు పడి పోవడం, ఒక్కసారిగా కింద పడిపోవడం జరుగుతుందని గ్రామస్థులు దాసుకుమార్, కొర్రా బాబురావు, గెమ్మెల మహేష్ తెలిపారు. చింతపల్లిలో సరైన వైద్యం అందడంలేదని, వాంతులు విరేచనాలు అని వచ్చిన వారిని సైతం మెరుగైన వైద్యం పేరిట మైదాన ప్రాంత ఆసుపత్రులకు తరలించడం ఏమిటని రోగులు, రోగుల కుటుంబసభ్యులు ప్రశ్నిస్తున్నారు. ఆసుపత్రి సూపరిటెండెంట్ గత శనివారం నుండి అందుబాటులో ఉండడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అల్పపీడన ప్రభావంతో తడిసిన గృహాల పట్ల అప్రమత్తంగా ఉండండి

గిరిజనులకు పిలుపునిచ్చిన చౌడుపల్లి సర్పంచ్ లలిత

విశాలాంధ్ర-చింతపల్లి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మన్య ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలోని చౌడుపల్లి పంచాయతీ పరిధిలోని పలు గ్రామాలలో గృహాలు దెబ్బతిని గోడలు కూలిపోవడంతో పలువురు గాయాల పాలయ్యారని ఆ పంచాయతీ సర్పంచ్ గెమ్మెల లలిత అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ అల్పపీడన ప్రభావంతో గడచిన శని, ఆదివారాలలో మన్య ప్రాంతంలో విస్తారంగా కురిసిన వర్షాల కారణంగా సత్యవరం, బయలు కించంగి మెట్ట వీధి, చెదలపాడు, ఈదుల బయలు, చవటపాడు అదే క్రమంలో మరికొన్ని గ్రామాలలో గృహాలు దెబ్బతిన్నాయన్నారు. ఈ దెబ్బతిన్న గృహాల కారణంగా పలువురు గిరిజనులు గాయాల పాలయ్యారన్నారు. అల్పపీడన ప్రభావంతో గృహాల పట్ల గిరిజనులు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు సింహాచలం ఉన్నారు.

జలాశయాలకు తగ్గిన వరద తాకిడి



విశాలాంధ్ర-సీలేరు : వర్షాలు తగ్గుముఖం పట్టడంతో సీలేరు కాంప్లెక్స్ పరిధిలోని జలాశయాలకు వరద నీరు తాకిడి(ఇన్‌ఫ్లోస్) తగ్గింది. దీంతో సోమవారం నుంచి జలాశయాల నుంచి దిగువకు విడుదల చేస్తున్న నీటి విడుదలను జెన్‌కో అధికార్లు క్రమంగా తగ్గించే చర్యలను చేపట్టారు. డొంకరాయి జలాశయంకు వరద నీటి ఇన్‌ఫ్లోస్ లక్షా 10వేల క్యూసెక్కుల నుంచి 87వేల క్యూసెక్కులకు తగ్గుముఖం పట్టడంతో జలాశయం నుంచి నీటి విడుదలను 87వేల క్యూసెక్కులకు మంగళవారం ఉదయం నుంచి తగ్గించారు. ఇక్కడ పూర్తి స్థాయి నీటిమట్టం 1037 అడుగులు కాగ 1029 అడుగుల నీటి నిల్వలు ఉన్నాయి. అలాగే సీలేరులోని గుంటవాడ జలాశయంకు కూడా పిల్లిగెడ్డ నుంచి వచ్చే ఇన్‌ఫ్లోస్ 23వేల క్యూసెక్కుల నుంచి 8వేల క్యూసెక్కులకు తగ్గిపోవడంతో ఇక్కడ నీటి విడుదల కూడా మంగళవారం ఉదయం నుంచి దశల వారీగా తగ్గిస్తూ మధ్యాహ్నం రెండు గంటల సమయానికి నీటి విడుదలను పూర్తిగా నిలిపివేశారు. గుంటవాడ జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 1360 అడుగుల కాగా ప్రస్తుతం 1352 అడుగుల నీటిమట్టం ఉంది. ఇదిలా ఉండగా సీలేరు కాంప్లెక్స్ ఛీఫ్ ఇంజనీర్ వాసుదేవరావు మంగళవారం ఉదయం డొంకరాయి, సీలేరు జలశయాలను పరిశీలించారు. నీటి నిల్వలు, జలాశయాలకు వస్తున్న ఇన్‌ఫ్లోస్ వివరాలను అక్కడ ఉన్న ఇంజనీర్లను సిబ్బందిని ఆరా తీశారు. జలాశయాలు ప్రమాద స్థాయికి చేరుకోకుండా చర్యలు తీసుకోవాలని, వచ్చే ఇన్‌ఫ్లోస్‌ను ఎప్పటికప్పుడు అంచనాలు వేస్తూ జలాశయం ప్రమాద స్థాయికి చేరుకోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.

అదృశ్యమైన వ్యక్తి మృతి

విశాలాంధ్ర-వై.రామవరం : అల్లూరి జిల్లా వై.రామవరం మండలం దేవరమడుగుల కు చెందిన లోతా సూరి రెడ్డి అదృశ్యం పై స్థానిక పోలీసు స్టేషన్ లో ఈ నెల 6 న కేసు నమోదైన నేపథ్యం లో మంగళవారం ఆ వ్యక్తి శవమై కనిపించాడు. గ్రామ సమీపంలో లో ఓ కొండ పై పూడ్చి పెట్టి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అడ్డతీగల సీఐ నరసింహమూర్తి, ఎస్ఐ సంతోష్ కుమార్, సిబ్బంది సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహానికి డా..రాహుల్ చే పోస్టుమార్టం నిర్వహించారు. కేసును పూర్తిగా దర్యాప్తు చేసి వివరాలు సేకరించాల్సి ఉందని ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

వరద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మారేడుమిల్లి మండలం వేటూకూరు గ్రామానికి చెందిన వాల్మీకి సంఘం యువకులు మంగళవారం విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్య మంత్రి సహాయ నిధికి 5000 రూపాయలు ఆర్థిక సాయాన్ని ఎంపీడీవో,ఏ.వీర కిషోర్ అందజేశారు.

అంగన్వాడీ ఆధ్వర్యంలో పోషణ్ మహా కార్యక్రమం

విశాలాంధ్ర-సీతంపేట : మండలం బూర్జి గుడ గ్రామంలో అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో పోషన్ మహా కార్యక్రమంలో భాగంగా గర్భిణీ తల్లులకు న్యూట్రి కిట్లు పంపిణీ కార్యక్రమంలో పార్వతిపురం మన్యం జిల్లా ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, నోడల్ అధికారి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. సీతంపేట మండలంలో అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఫాషన్ మహా కార్యక్రమాలను నిర్వహించి గర్భిణి తల్లులకు పోషకాహారం న్యూట్రి కిట్స్ అందించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఓ పి. రంగలక్ష్మి, సూపర్వైజర్లు, ఏ. గౌరీ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యవసరాలు, దోమ తెరలు పంపిణీ

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని అడవివెంకన్నగూడెం, లక్ష్మీనగరం, రామవరం, గ్రామాలలో వరద ముంపు బాధితులకు తహసిల్దార్ సుబ్బారావు, ఎంపీపీ కారం లక్ష్మి ఆధ్వర్యంలో దోమతెరలు, కందిపప్పు, మంచి నూనె, మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామవరం సర్పంచ్ కారం. బుచ్చమ్మ సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పూనెం.సత్యనారాయణ,పార్టీ మండల కార్యదర్శి సోయం. చిన్నాబాబు, వడ్లది. రమేష్, మండల ఆర్.ఐ మడకం. రామకృష్ణ గ్రామ పంచాయతీ కార్యదర్శి, తాతారావు, రామవరం వీఆర్వో, హైమావతి పులి. బుజ్జి, కారం. సత్యం, తాతబాబు, ప్రకాష్,శంకర్, టిడిపి నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: మన్యం జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-పార్వతీపురం : సైబర్ నేరస్థుడి చేతిలో మోసపోయి నగదును పోగొట్టుకున్న భాదితురాలి నగదును తిరిగి ఆమె ఖాతాకు జమయ్యేలా చర్యలు చేపట్టిన పార్వతీపురం మన్యం జిల్లా పోలీసులను జిల్లా ఎస్పీ మాధవరెడ్డి అభినందిస్తూ సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. మన్యం జిల్లాలోని భామిని మండలం, కొరమ గ్రామంకు చెందిన దులాపు రమణమ్మ అనే ఆమె ఇంటి వద్దే వుండి ఆన్లైన్ లో పనిచేసుకోని డబ్బులు సంపాదించవచ్చనే ఆలోచనతో, ఆన్లైన్లో తనవివరాలు నమోదు చేశారు. ఇంతలో గుర్తు తెలియని సైబర్ నేరస్థుడు ఆమెను సంప్రదించి, అమెజాన్ మర్చంట్ ఉద్యోగిగా పరిచయం చేసుకొని, ఇంటివద్దనే ఉంటూ వాట్సాప్ ద్వారా తనకు అప్పగించిన పనులను పూర్తిచేయడంద్వారా ఆకర్షణీయమైన కమీషన్ వస్తుందని నమ్మబలికి అత్యాశ చూపి ఆమె వద్ద నుండి దపదపాలుగా రూ 2,81,919/-(అక్షరాల రెండు లక్ష ఎనభై ఒక్కవేయి తొమ్మిదివందల పంతొమ్మిది రూపాయలు) ఫోన్‌పే ద్వారా అతని ఖాతాలో మోసపూరితంగా డిపాజిట్ చేయించుకున్నాడు.తదుపరి సైబర్ నేరస్థుడి స్పందన అనుమానాస్పదంగా వుండడం గమనించిన ఆమె సైబర్ నేరస్థుడి చేతిలో మోసపోయి నగదును పోగొట్టుకున్నాని గ్రహించి పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయగా బత్తిలి పోలీస్ వారు వెంటనే స్పందించి ఫిర్యాదురాలు నుండి కేసు నమోదు చేసారు.అనంతరం 1930కు ఫోన్ చేయించి దర్యాప్తులో భాగంగా సంబందిత బ్యాంకు అధికారులకు మెయిల్స్ ద్వారా విషయాన్నీ తెలియజేసి నగదు జమకాబడిన ఖాతాలను పరిశీలించి అందులో వున్నా సుమారు రూ1,81,919/-(అక్షరాల ఒక లక్షా ఎనభై ఒక్కవేయి తొమ్మిదివందల పంతొమ్మిది రూపాయలు) నగదును హోల్డ్ చేసినారు. పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఉత్తర్వులు ప్రకారం, పాలకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.చంద్రమౌళి దర్యాప్తును ప్రారంభించి హోల్డ్ కాబడిన ఫిర్యాదురాలి నగదును తిరిగి ఆమె ఖాతాలో జమయ్యేలా చేయుటకుగాను కొత్తూరు న్యాయస్థానం నందు మెమో దాఖలు చేసి ఉత్తర్వులను పొంది, ఆ ఉత్తర్వులను హోల్డ్ కాబడిన ఐసిఐసిఐ బ్యాంక్ అధికారులకు పంపి బ్యాంక్ నుండిఫిర్యాదురాలు ఖాతాలోకి హోల్డ్ కాబడిన నగదు మొత్తం 1,81,919/-(అక్షరాల రెండు లక్ష ఎనభై ఒక్కవేయి తొమ్మిదివందల పంతొమ్మిది రూపాయలు)ను జమ అయ్యేలా చెయ్యడం ఆయనది. ఫిర్యాదురాలు కష్టబడి సంపాదించిన డబ్బులు సైబర్ నేరగాళ్ల చేతిలో పూర్తిగా పడకుండా తక్షణమే స్పందించి తిరిగి ఫిర్యాదికి అందేలా చేయడంతో భాదితరాలు పాలకొండ సీఐకు, వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈకేసులో భాదితరాలు నగదును తిరిగి ఆమె ఖాతాలోకి జమ అయ్యేలా చొరవ చూపిన పాలకొండ ఇన్స్పెక్టర్ ఎం.చంద్రమౌళిని, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి అభినందించారు. సైబర్ నేరగాళు వివిధ రకాలుగా నేరాలు చేస్తూ ప్రజలను మోసంచేస్తుంటారని కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అవగాన కలిగివుండాలని, ఎవరైనా సైబర్ నేరగాళ్ల వలన నగదు పోగొట్టుకున్నట్లయితే వెంటనే వారు సంబదిత పోలీస్ స్టేషన్ లో గాని,ఆన్ లైన్ వెబ్ సైట్ ద్వారా,నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో మరియు టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలని ఆయన తెలియజేసారు.

ప్రైవేట్ ఆసుపత్రులు నిర్దేశిత ప్రమాణాలు పాటించాలి

డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ టి.జగన్మోహనరావు

విశాలాంధ్ర-సాలూరు: ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య ఆరోగ్య శాఖ నిర్దేశించిన ప్రమాణాలను విధిగా పాటించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. జగన్మోహనరావు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సాలూరు పట్టణంలో పలు ప్రైవేటు ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలను(సాయి రమ్య నర్సింగ్ హెూమ్, రఘు నర్సింగ్ హెూమ్, లక్ష్మి హాస్పిటల్)మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్ట్రేషన్ల ధ్రువపత్రాలు, రెన్యువల్స్ సకాలంలో చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. అక్కడ పని చేస్తున్న సిబ్బంది అర్హత వివరాలపై ఆరా తీశారు. స్కానింగ్ నమోదు వివరాల రికార్డును పరిశీలించి, స్కానింగ్ కు గల కారణాలను తెలుసుకున్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం సంబంధించిన పోస్టర్లు ను పరిశీలించి ఆ నిబంధలను తప్పకుండా పాటించాలని మరియు ఫార్మ్,-ఎఫ్ అనగా గర్భిణీ యొక్క స్కానింగ్ సమ్మతి పత్రము నిర్వహించాలని ఆదేశించారు. తనిఖీలకు వచ్చిన గర్భిణీ తో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు. ఆసుపత్రులలో బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ తీరును పరిశీలించారు. టాయిలెట్ల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. ఫైర్ సేఫ్టీ ఏర్పాట్ల నిర్వహణను పరిశీలించారు. నోటిఫైడ్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, కుక్క కాటు, పాము కాటు చికిత్స వివరాలను వైద్య ఆరోగ్య శాఖ నిర్దేశించిన ఐహెచ్ఐపి పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం మామిడిపల్లి గ్రామంలో క్రొత్తగా ఏర్పాటు చేసిన బాలాజీ లేబరేటరినీ తనిఖీ చేసి నిర్దేశిత ప్రమాణాలను అమలు చేస్తున్న తీరును పరిశీలించారు.

గర్భిణీల వసతి గృహం పరిశీలన : సాలూరు పట్టణ పరిధిలో ఉన్న గిరి శిఖర గర్భిణీ ల వసతి గృహాన్ని జగన్మోహనరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ గర్భిణీలతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యసేవలు, పోషకాహారం వివరాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం 16 మంది గర్భిణీలు ఉండగా ఎక్కువగా తోనాం, జిఎన్ పేట పీహెచ్సీల పరిధిలో గిరిశిఖర గ్రామాల నుండి వచ్చినట్లు గుర్తించారు. ప్రతీ రోజూ వారి ఆరోగ్య పరిస్థితిపై పర్యవేక్షణ ఉండాలని, వసతిగృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సిబ్బందిని అదేశించారు. మాతా శిశు సంరక్షణ కార్డులలో వారి ఆరోగ్య వివరాల నమోదును పరిశీలించి పలు సూచనలు చేశారు. అప్పుడే అక్కడకు చేరేందుకు వచ్చిన గర్భిణీ వివరాలు తెలుసుకున్నారు. పోషకాహారం గర్భిణీలకు పోషకాహార మెనూ సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. వారి ఆరోగ్య తనిఖీల అవసరాల నిమిత్తం వినియోగిస్తున్న వాహనాల సిబ్బంది తో మాట్లాడుతూ సత్వరమే స్పందించాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఆరోగ్య శాఖ డెమోలు వై.యోగేశ్వర రెడ్డి., వి.సన్యాసిరావు ఉన్నారు.

పిఎం సూర్య ఘర్ సబ్సిడీ వినియోగించుకోవాలి

ప్రతి ఇంటిపై సోలార్ యూనిట్ అమర్చుకోవాలి

విశాలాంధ్ర-బెలగాం : సాంప్రదాయేతర ఇందన వనరుల ప్రోత్సాహంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పిఎం సూర్య ఘర్ సబ్సిడి వినియోగించుకొని ప్రతి ఒక్కరు సోలారు విద్యుత్ యూనిట్ ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టరు ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని వినియోగించుకొనేలా విద్యుత్ శాఖ ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సోలారు యూనిట్ ఏర్పాటుతో ఉత్పత్తయిన విద్యుత్ మనం వాడుకోగా మిగిలిన విద్యుత్ తో ఆదాయం వస్తుందన్నారు. ఈ పథకాన్ని విజయవంతం చేయుటకు విద్యుత్ శాఖ కృషిచేయాలని తెలిపారు. రానున్న మూడు నెలలలో 1000 కిలోవాట్ల సామర్థ్యం గల సోలారు యూనిట్ల ఏర్పాటు లక్ష్యంగా పూర్తిచేయాలని విద్యుత్, మునిసిపాలిటీ సంస్థలను ఆదేశించారు. ఇంటిపై సోలారు యూనిట్ పెట్టుకొనుటకు అవకాశం గల ఇళ్లను గుర్తించి సచివాలయ సిబ్బంది ద్వారా వారికి అవగాహన కల్పించాలని, ధరఖాస్తు చేయించాలని తెలిపారు. గృహసముదాయాలు, ఆసుపత్రులు, దుకాణ సముదాయాలలో ఏర్పాటు చేసుకొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సోలారు యూనిట్లు ఉపకరణాలను సరఫరా చేసే సంస్థలు నాణ్యమైన, వారంటీగల వాటిని మాత్రమే సరఫరా చేయాలని తెలిపారు. మోడల్ సోలారు గ్రామం ఏర్పాటుకు అవకాశం గల గ్రామాన్ని గుర్తించాలని అధికారులకు తెలిపారు. విద్యుత్ శాఖ ఎస్ఈ ఎం. లక్ష్మణరావు పథకం వివరాలను తెలియజేసారు. వినియోగదారులు 10 కిలోవాట్ల వరకు నేరుగా ధరఖాస్తు చేసుకొనవచ్చునని, 1300 రూపాయలు ఫీజు చెల్లించిన పిదప మాత్రమే ధరఖాస్తు ప్రాసెస్ చేయబడుతుందని తెలిపారు. మూడు కిలోవాట్ల వరకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని, ఒక కిలోవాటుకు 30వేల రూపాయలు, రెండు కిలో వాట్లకు 60వేల రూపాయలు, మూడు కిలోవాట్లకు 78 వేల రూపాయలు సబ్సిడీగా ప్రభుత్వం యూనిట్ స్థాపించిన పిదప 45రోజులలో తిరిగి వినియోగాదారుని బ్యాంకు ఖాతాకు అందిస్తుందని తెలిపారు. యూనిట్ మొత్తానికి బ్యాంకు రుణం పొందే అవకాశం కూడా ఉందని, పెట్టుబడి మొత్తం మూడు లేక నాలుగు సంవత్సరాలలో తిరిగి వచ్చేస్తుందని తెలిపారు. కిలోవాట్ యూనిట్ ఏర్పాటుకు 300 వందల యూనిట్ల వినియోగం గల వినియోగదారులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 121 మంది ధరఖాస్తు చేసుకోగా వారిలో 16 మంది మాత్రమే 1300 రూపాయలు ఫీజు చెల్లించారని వారిలో 6యూనిట్లు ఇన్స్టాల్ పూర్తిచేయడం జరిగిందని, 10 ఎస్టిమేషన్ స్థాయిలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వసతిగృహాలు తదితర భవనాలకు సంబంధించి డిసెంబరు 2025 నాటికి విద్యుత్ శాఖ ద్వారా సోలారు యూనిట్లు స్థాపించాలని లక్ష్యం నిర్ణయించారని, జిల్లా లో గల 5,883 ప్రభుత్వ కార్యాలయాలలో ఇప్పటికే 26 కార్యాలయాలలో సోలారు సదుపాయం ఉండగా, 2,135 ప్రభుత్వ కార్యాలయాలలో 19.70 లక్షల చదరపు అడుగుల స్థలంలో సోలారు యూనిట్లు ఏర్పాటుకు అవకాశం ఉన్నట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. పిఎం కుసుం పథకం ద్వారా వ్యవసాయానికి విద్యుత్ అందించే 9 ఫీడర్ల దగ్గర 25.25 మెగావాట్ల సోలారుయూనిట్లు ఏర్పాటుకు ప్రతిపాదించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్వతీపురం విద్యుత్ శాఖ ఇఇ కె. గోపాలరావు నాయుడు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎండి గయాజుద్దీన్, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఎస్. కృష్ణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టరు ఎ. శ్యామ్ ప్రసాద్ ఇంజనీరింగు అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరు కార్యాలయ సమావేశంమందిరంలో పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా, రోడ్లు భవనాలు, గిరిజన ఇంజనీరింగు అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు సౌకర్యం లేని ప్రతి గ్రామాన్ని గుర్తించి, రోడ్డు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గిరిజన, మారుమూల గ్రామాల నుండి డోలీ మోతలు లేకుండా వారికి రహదారి సౌకర్యం కల్పించుటకు ఇంజనీరింగు పనులలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అవసరం లేని పనులను రద్దు చేసి, అవసరమైన చోట్ల కొత్తగా ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. రోడ్డు కనెక్టివిటీ లేని గ్రామాలు, రహదారి అనుసందానం, అసలు సిసిరోడ్డు లేని గ్రామాలు ప్రాధాన్యతా క్రమంగా పనులను చేపట్టాలని జిల్లా కలెక్టరు తెలిపారు. వర్షాలు పడే సమయం కావున మంచినీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలుతీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, ఇంచార్జి జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి రవి, పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా, ఐటిడిఎ ఇంజనీరింగు అధికారులు పాల్గొన్నారు.

ముంపునకు గురైన పంట పొలాలను ఎమ్మెల్యే జగదీశ్వరి పరిశీలన

విశాలాంధ్ర-కొమరాడ : నాగవల్లి నదిలో నీటి ప్రవాహం రైతుల పంట పొలాలు అన్ని మునిగిపోయే పరిస్థితి ఉందని భవిష్యత్తులో పంటలు మునిగిపోకుండా చర్యలు చేపడతామని కురుపాం ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలో కళ్లి కోట గ్రామంలోమునిగిపోయిన రైతుల పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వరద ప్రవాహం ఎటువైపు నుంచి వచ్చింది ఎన్ని ఎకరాలు పంటలు మునిగిపోయాయి అనే వివరాలను స్థానిక నాయకులను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు స్థానిక నాయకులు అధికారులు మాట్లాడుతూ తోటపల్లి డ్యామ్ కు వరదనీరు పోటెత్తిన సమయంలో కరకట్ల మధ్య ఉన్న ఖాళీ నుంచి నీరు ఎగువ ప్రాంతానికి వస్తుందని తెలిపారు. ఆ ప్రాంతంలో చెక్ డాం లాంటి నిర్మాణం చేపడితే వరద ప్రవాహం ఎగు ప్రాంతానికి రాకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందని స్థానికులు తెలిపారు. ఈ విషయంపై ఎంపీడీవో మల్లికార్జున్ రావు ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. తక్షణమే రెవెన్యూ ఇరిగేషన్ ఎంపీడీవో కార్యాలయ అధికారులు క్షేత్రస్థాయిలో పంట పొలాలను పర్యటన చేసి పూర్తి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. వర్షాలు తగ్గిన వెంటనే అవసరమైన చెక్ డ్యామును నిర్మాణం చేపట్టి మరల భవిష్యత్తులో రైతుల పంటలు మునిగిపోకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గతంలో కూడా ప్రతిపక్షంలో ఉన్న సమయంలో తాను ఈ ప్రాంతాన్ని పర్యటించారని అప్పటికీ ముంపు ప్రాంతాల్లో ఉన్న పాత కళ్లికోట ప్రజలు పడ్డ ఇబ్బందులను నాకు తెలుసు అని అన్నారు. ఇప్పటికే కూరగాయలు పండించే రైతులు వ్యవసాయం చేసే రైతులు వరదలు పట్ల ప్రతి ఏడాది నష్టపోతున్నారని ఈ సమస్య భవిష్యత్తులో రాకుండా ఉండేందుకు తను కృషి చేస్తానని తెలిపారు. పంట పొలాలు మునిగిపోకుండా అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం దృష్టిలో పెట్టి నిధులు మంజూరు చేసి అవసరమైన చెక్ గేట్లు షెల్టర్లు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సమస్య దశబ్ద కాలం నుంచి ఉన్నప్పటికీ గత ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోకపోవడంతో ఈ ప్రాంత రైతులకు తీవన నష్టం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా తోటపల్లి నిర్వాసితులైన పాతల్లి కోట గ్రామస్తులు తమకు రావలసిన హౌసింగ్ బిల్లులు పూర్తిగా చెల్లించలేదని తక్షణమే స్పందించి బిల్లులు చెల్లించాలని కోరారు. అలాగే అర్హులైన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపు చేసే విధంగా ప్రభుత్వంతో చర్చించి నిజమైన నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్పీ ఆర్ రమేష్ ఎంపీడీవో మల్లికార్జునరావు, , హౌసింగ్ ఏఈ , టిడిపి మండల పార్టీ కన్వీనర్ శేఖర్ పాత్రుడు, టిడిపి నాయకులు పొట్నూరు వెంకట నాయుడు, గంగిరేకువలస ఎంపీటీసీ గంట వెంకట్ నాయుడు, టిడిపి నాయకులు పడాల హరిప్రసాద్, మరిచర్ల సింహాచలం, సత్యనారాయణ, మరడాన తిరుపతి నాయుడు, గుల్ల మాధవ్, కిషోర్, బురిడి వేణు తదితరులు పాల్గొన్నారు.

విలీన మండలలో మళ్ళీ ముంపు భయం...!

విలీన మండలాలలో రాకపోకల బంద్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు గాను అల్లూరి సీతారామరాజు జిల్లాలోని విలీన మండలాలైన చింతూరు, విఆర్ పురం, కూనవరం, ఎటపాక మండలాల్లో పలు గ్రామాలు నీట మునిగాయి. నాలుగు మండలాల నుంచి మిగిలిన ప్రాంతాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. శబరి గోదావరి నదులు పొంగి ప్రవహిస్తుండటంతో సోకలేరు జల్లి వారి గూడెం అన్నవరం వాగులు లలో వరద నీరు చేరడంతో విఆర్ పురం చింతూరు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. గోదావరి వరద ప్రవాహం భద్రాచలం వద్ద 49.10 అడుగులకు చేరుకోవడంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. 11,67,657 క్యూసెక్కుల నీటిని కిందకి వదిలారు. నీటిమట్టం మరింత పెరిగి 53.00 అడుగులకు చేరుకుంటే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. నీటిప్రవాహం అమాంతం పెరగడంతో ప్రధాన రహదారులపై గోదావరి వరద చేరడం వలన బస్సులు వెళ్లే మార్గము లేక భద్రాచలానికి ప్రయాణాలు నిలిచిపోయాయి కూనవరం మండలం పందరాజు పల్లి గ్రామం వద్ద చెప్ట పై నీరు చేరుకోవటంతో చింతూరు కు కూనవరానికి రాకపోకలు నిలిచిపోయాయి. చింతూరు నుండి విఆర్ పురం వెళ్లేమార్గంలో సోకలేరు, పొంగి ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. చింతూరులో పలు మండలాలు నీట మునిగాయి. ఆంధ్ర ఒరిస్సా రాష్ట్రాల మధ్య రాకపోకలు స్తంభించాయి. ఒడిస్సా రాష్ట్రంలోని మాచ్‌ఖండ్ జలాశయం నుండి భారీగా నీటిని విడుదల చేస్తుండడం, మరోవైపు సీలేరు నది ఒక్కసారిగా పెరగడంతో పలు గ్రామాలు రహదారులు ను చుట్టూతా వరద నీరు కమ్మేసింది. 326 జాతీయ రహదారిపై భారీగా నీరు చేరడంతో ప్రయాణాలకు వీలులేకుండా పోయింది. గతంలో జరిగిన ప్రమాదాలదృష్ట్యా ముంపు భయంతో విలీన మండలాల ప్రజలు భయాందోళనల మధ్య బిక్కుబిక్కుమంటున్నారు.

గురుకుల విద్యా సంస్థల సిబ్బందికి కూడా సెలవు మంజూరు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : వర్షాల కారణంగా అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని యాజమాన్యాల పాఠశాలల్లోని సిబ్బందికి సెలవు ఇచ్చినప్పటికీ గురుకుల విద్యా సంస్థల సిబ్బంది కి సెలవు ఇవ్వడం లేదని ఆ విద్యాసంస్థల సిబ్బంది ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీవ్ర వర్షాల కారణంగా స్కూల్స్/కాలేజ్ లకు వెళ్ళే విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటిస్తూ ఆదేశాలు జారీ చేసే విషయంలో విద్యార్థులతో పాటు విధులకు హాజరు అయ్యే సిబ్బందికి కూడా వివిధ ప్రాంతాల నుండి ప్రయాణం చేస్తూ విధులకు హాజరు అయ్యే పరిస్థితి ఉన్నందున సిబ్బందికి కూడా వర్తిస్తున్నాయన్నారు. గిరిజన గురుకుల విద్యా సంస్థల్లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది కూడా ఏజెన్సీ అన్ని ప్రాంతాల్లో వివిధ ప్రాంతాల నుంచి వర్షంలో ఇబ్బంది పడుతూ ప్రయాణం చేసి విధులకు హాజరు కావలసి వస్తుందని తమకు కూడా జిల్లా కలెక్టర్ వారి సెలవు ప్రకటన వర్తింప చేయాలనుకోరారు. కలెక్టర్ ఆదేశాలు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల/కళాశాలల్లో వర్తిస్తున్నగానీ కేవలం గిరిజన ప్రాంత గిరిజన గురుకుల విద్యా సంస్థల్లో మాత్రం సెలవు ఇవ్వటం లేదన్నారు. యాజమాన్యనికి అడిగితే అవి మీకు వర్తించవు అని అంటున్నారని, జిల్లా అధికారులు ఈ విషయం పరిశీలించి సెలవు ప్రకటించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ ఎల్. కొండబాబు, వైస్ ప్రెసిడెంట్ కె.గణపతి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జి. రాజు స్టేట్ సెక్రెటరీ ఓ. పోతురాజు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్య వైశ్య మహిళా సంఘం వార్షికోత్సవం

విశాలాంధ్ర-సాలూరు : పట్టణ ఆర్య వైశ్య మహిళా సంఘం వార్షికోత్సవాన్ని కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటల పోటీలను నిర్వహించారు.సాలూరులో ఆర్య వైశ్య సంఘానికి అనుబంధంగా మహిళా సంఘాన్ని ఏర్పాటు చేసి 25వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య భవనంలో వార్షికోత్సవాన్ని మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాదేటి శ్రీదేవి, మండా పూజ ల ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఆర్యవైశ్య మహిళల అభివృద్దే ధ్యేయంగా తమ సంఘం ముందుకు సాగుతున్నదన్నారు. సాలూరులో మహిళా సంఘం ఏర్పాటు చేసిన 25సంవత్సరాల్లో ఎన్నో కార్యక్రమాలను నిర్వహించి, తమ సేవలతో అవసరమైన వారిని ఆదుకున్నామన్నారు. ఇకపై కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు. తమ సంఘాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరించిన ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇకపై కూడా ఆయా సంఘాలు ఇదే సహకారాన్ని అందించాలన్నారు. తదుపరి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక, ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో మహిళా సమాజం ఉపాధ్యక్షులు మహాలక్ష్మి, సహా కార్యదర్శి మాదేటి కళ్యాణి, కోశాధికారి పేకేటి దీపలతో పాటు సమాజంలోని ఇతర ప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం ప్రతినిధులు మండవిల్లి సాంబశివ, యిండుపూరి నారాయణరావు, బొర్రా రామ, బలబద్రుని శ్రీనివాస రావు(కౌన్సిలర్)పొట్టా మార్కండేయ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండండి... సమస్యను సమిష్టిగా అదిగమిద్దాం

పాడేరు శాసనసభ్యుడు విశ్వేశ్వర రాజు



విశాలాంధ్ర-చింతపల్లి : అల్పపీడన ప్రభావంతో గడచిన మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మన్య ప్రాంతంలో ఏర్పడిన విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమిష్టిగా కృషి చేసి అప్రమత్తంగా ఉండి సమస్యలను అదిగమిద్దామని పాడేరు శాసనసభ్యుడు, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మన్య ప్రాంతంలో మునుపెన్నడూ లేనివిధంగా అల్పపీడనం అతలా కుతలం చేసిందన్నారు. ఒక్క రోజులోనే ఎడతెరిపి లేకుండా చింతపల్లి మండలంలో సుమారు 68.4 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదయిందని, అదేవిధంగా జీకే వీధి మండలంలో 46.2 మిల్లి మీటర్ల వర్షపాతం, పాడేరులో 35.8 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదు అయిందన్నారు. మన్య ప్రాంతంలో ఒక్కరోజులోనే ఇంత అధికంగా వర్షపాతం నమోదు కావడం ఇదే ప్రథమం అన్నారు. ఇంతటి వర్షపాతం వలన మన్య ప్రాంతంలో కల్వర్టు లు, అప్రోచ్ రహదారులు, అక్కడక్కడ వంతెనలు కొట్టుకు పోవడమే గాక, కొండ రహదారులలో కొండ చరియలు విరిగిపడుతున్న విపత్కర పరిస్థితులలో ఎక్కడా ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిదులు, అధికారులు ఇచ్చే సలహాలను పాటిస్తూ వారికి సహకరించాలని సూచించారు. ఏది ఏమైనా అల్పపీడన ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు మన్య ప్రాంత ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

టోలిన్స్ టైర్స్ లిమిటెడ్ ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ ఇన్ విడుదల

విశాలాంధ్ర-పాడేరు : టోలిన్స్ టైర్స్ లిమిటెడ్ సోమవారం నాడు ఈక్విటీ షేర్ల ప్రారంభ పబ్లిక్ సమర్పణకు సంబంధించి గుడ్ ఆఫర్ తెరిచింది. రూ. 230 కోట్ల వరకు ఉన్న ఈక్విటీ షేర్‌ల మొత్తం ఆఫర్ పరిమాణం (ఒక్కొక్కటి ముఖ విలువ రూ. 5) రూ. 200 కోట్ల వరకు తాజా ఇష్యూ మరియు రూ. 30 కోట్ల వరకు అమ్మకానికి ఆఫర్‌ను కలిగి ఉంటుంది. ("మొత్తం ఆఫర్ పరిమాణం"). యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ శు క్రవారం, సెప్టెంబర్ 06, 2024న ఉంటుంది బిడ్ ఆఫర్ బుధవారం, సెప్టెంబర్ 11, 2024న మూసివేయబడుతుంది. ఆఫర్ యొక్క ప్రైస్ బ్యాండ్ ఒక్కో ఈక్విటీ షేర్‌కి రూ. 215 నుండి రూ. 226 వరకు నిర్ణయించబడింది. ("ది ప్రైస్ బ్యాండ్"). కనిష్టంగా 66 ఈక్విటీ షేర్లు మరియు ఆ తర్వాత 66 ఈక్విటీ షేర్ల గుణిజాలలో బిడ్లు వేయవచ్చు. ("బిడ్ లాట్"). టోలిన్స్ టైర్స్ లిమిటెడ్ అనేది అనేది వైవిధ్యమైన ఉత్పత్తి శ్రేణితో భారతదేశం మొత్తం ఉనికిని కలిగి ఉన్న ప్రముఖ ఆటగాళ్లలో ఒకటి మరియు కొత్త టైర్లు మరియు ట్రెడ్ రబ్బర్ తయారీలో ఉన్న కంపెనీలలో ఒకటి. ఇది ప్రాథమికంగా వాహనాల సమగ్ర శ్రేణి (తేలికపాటి వాణిజ్య, వ్యవసాయ మరియు ద్వి/మూడు చక్రాల వాహనాలతో సహా) మరియు ముందస్తు ట్రెడ్ రబ్బరు కోసం బయాస్ టైర్ల తయారీలో నిమగ్నమై ఉంది మరియు బంధన గమ్, వల్కనైజింగ్ సొల్యూషన్, వంటి అనుబంధ ఉత్పత్తుల తయారీలో కూడా పాల్గొంటుందిఫ్లాప్స్ మరియు గొట్టాలు.ఇది మూడు మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీల నుండి పనిచేస్తుంది, వాటిలో రెండు కేరళలోని కాలడిలోని మట్టూర్‌లో ఉన్నాయి మరియు మూడవది యూఏఈ లోని రస్ అల్ ఖైమాలోని అల్ హమ్రా ఇండస్ట్రియల్ జోన్‌లో ఉంది.

అడలిని అభివృద్ధి చేయాలి



విశాలాంధ్ర-పార్వతీపురం : అడలిని పర్యాటకంగా బాగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అన్నారు. జిల్లా పర్యాటక మండలి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరు కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అడలి మంచి పర్యాటక ప్రదేశమని, దానిని ఇంకా బాగా అభివృద్ధి చేయాలన్నారు. అడలి వెళ్ళు మార్గం వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేయాలని, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వాహనాల పార్కింగ్ స్థలం అభివృద్ధి చేయాలని, సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేసి అడలి వ్యూ పాయింట్ బోర్డు ఏర్పాటు చేసి బ్రాండింగ్ చేయాలని ఆదేశించారు. నిర్మాణాల సమయంలో రాళ్ళ తొలగింపు జరిగిందని, అటువంటి ప్రదేశంలో రాళ్ళు, మట్టి జారకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గిరిజన మ్యూజియం పనులు వేగవంతం కావడానికి శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అటవీ శాఖ ద్వారా చేపడుతున్న పర్యాటక అభివృద్ధి ప్రదేశాల్లో పర్యావరణ పరిరక్షణకు పెద్ద పీట వేయాలని సూచించారు. అటువంటి ప్రదేశాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ పోలిథిన్ వినియోగాన్ని శత శాతం నిషేధించాలని చెప్పారు. పోలిథిన్ వినియోగిస్తే అపరాధ రుసుం విధించడం వంటి అంశాలను ఆలోచించాలన్నారు. డస్ట్ బిన్లను పక్కాగా ఏర్పాటు చేయాలని, సూచిక బోర్డులను సాంప్రదాయ బద్దంగా ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు.

ప్రపంచ పర్యాటక దినోత్సవానికి ఏర్పాటు చేయాలి : ప్రపంచ పర్యాటక దినోత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పర్యాటక అభివృద్ధికి పర్యాటక దినోత్సవం దోహదం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పర్యాటక ప్రాంతీయ సంచాలకులు శ్రీనివాస్, పర్యాటక అధికారి ఎన్. నారాయణరావు, సభ్యులు డా. టి. హేమాక్షి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి కె. రామచంద్రరావు, శంబర పోలమాంబ కార్యనిర్వాహక ఇంజినీర్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

భామిని ఏకలవ్య పాఠశాల పది రోజులలో అప్పగించాలి

విశాలాంధ్ర-సీతంపేట : ఐటిడిఏ పరిధిలో గల భామిని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల (ఇఎం ఆర్ ఎస్) భవన నిర్మాణ పనులను పది రోజుల్లో పూర్తి చేసి పాఠశాల యాజమాన్యానికి అప్పగించేలని సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఎస్ యశ్వంత్ కుమార్ రెడ్డి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఏకలవ్య విద్యార్థులకు తప్పని అవస్థలు శీర్షికన వివిధ దినపత్రికల్లో వచ్చిన వార్త పట్ల ప్రాజెక్ట్ అధికారి స్పందిస్తూ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భామిని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల భవనం నిర్మాణంలో ఉండడం వలన ఆ పాఠశాలలో 6వ తరగతి నుండి 9 వ తరగతి వరకు చదువుతున్న 116 మంది విద్యార్థుల (బాలురు) ను తాత్కాలికంగా సీతంపేట మండలంలోని మల్లి గురుకుల పాఠశాలలో వసతి ఏర్పాటు చేసి, బోధించడం జరుగుతుందని ఆయన చెప్పారు. విద్యార్థులు ఉన్న వసతి గృహ గదులు వర్షాలకు కారిపోతుండడం వలన ఆ పాఠశాలను సందర్శించామని, అచ్చట విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి సమస్యను శాశ్వతంగా పరిష్కరించుటకు తగు చర్యలు తీసుకుంటామని తెలియ జేసినట్లు చెప్పారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రత్యామ్నాయ ఏర్పాట్ల క్రింద అదే గురుకుల పాఠశాల నూతన భవనంలోని నాలుగు గదులను ఏకలవ్య పాఠశాల విద్యార్థులకు కేటాయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఏకలవ్య పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, విద్యార్థుల క్షేమానికి ఐటిడిఏ పూర్తి బాధ్యత తీసుకొంటుందని ప్రాజెక్ట్ అధికారి భరోసా ఇచ్చారు.

ప్రతీ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : సెప జిల్లాలో ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టరు ఎ.శ్యామ్ ప్రసాద్ ఇంజనీరింగు అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు భవనాలు, గిరిజన ఇంజనీరింగు అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు సౌకర్యం లేని ప్రతి గ్రామాన్ని గుర్తించి, రోడ్డు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గిరిజన, మారుమూల గ్రామాలనుండి డోలీ మోతలు లేకుండా వారికి రహదారి సౌకర్యం కల్పించుటకు ఇంజనీరింగు పనులలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అవసరం లేని పనులను రద్దు చేసి, అవసరమైన చోట్ల కొత్తగా ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. రోడ్డు కనెక్టివిటీ లేని గ్రామాలు, రహదారి అనుసందానం, అసలు సిసిరోడ్డు లేని గ్రామాలు ప్రాధాన్యతా క్రమంగా పనులను చేపట్టాలని జిల్లా కలెక్టరు తెలిపారు. వర్షాలు పడే సమయం కావున మంచినీరు కలుషితంగా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలుతీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, ఇంచార్జి జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి రవి, పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా, ఐటిడిఎ ఇంజనీరింగు అధికారులు పాల్గొన్నారు.

ఎగుమతులు వృద్ధి లక్ష్యంగా చేస్తున్న అమెజాన్ ఎక్స్‌పోర్ట్స్ డైజెస్ట్ 2024

విశాలాంధ్ర-పాడేరు: అమెజాన్ ఈరోజు ఎక్స్‌పోర్ట్స్ డైజెస్ట్ 2024ను ఆవిష్కరించింది. 2024 చివరి నాటికి భారతదేశం నుండి సమ్మిళిత ఈ-కామర్స్ ఎగుమతులలో వేలాది భారతీయ వ్యాపారాలు ఎస్ 13 బిలియన్లను అధిగమించే ప్రయాణంలో ఉన్నట్లు అమెజాన్ ఇండియా గ్లోబల్ ట్రేడ్, డైరెక్టర్ భూపేన్ వాకంకర్ చెప్పారు. అమెజాన్ యొక్క ప్రధాన ఇ-కామర్స్ ఎగుమతుల కార్యక్రమం, అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ 2015లో ప్రారంభించ బడిందన్నారు. గత తొమ్మిదేళ్లలో, 1.50 లక్షల ఎగుమతిదారులు ఈ కార్యక్రమంలో భాగమయ్యారని, ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు 40 కోట్లకు పైగా 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను విక్రయించా రన్నారు. ఈ ప్రోగ్రామ్‌లో మొత్తం విక్రేత బేస్ గత సంవత్సరంలో 20 శాతం పెరిగిందని, అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ దేశవ్యాప్తంగా విశేషమైన స్వీకరణను చూస్తోందన్నారు.